బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

తాళ్ల రాంపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు అశోక్ యాదవ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

మోర్తాడ్/ఏర్గట్ల, సెప్టెంబర్ 5: కమ్మర్‌పల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో పలు బాధిత కుటుంబాలను బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి గురువారం పరామర్శించారు. కోనాసముందర్‌లో సీనియర్ బీఆర్ఎస్ నాయకురాలు కాలం చేయడంతో ఆమె కుటుంబాన్ని, కమ్మర్‌పల్లిలో బామన్‌రాజన్న మనుమరాలు కాలం చేయడంతో వారికుటుంబాన్ని, ఇటీవల ఆస్ట్రేలియా నుంచి వచ్చి రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన రవి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢసానుభూతి వ్యక్తం చేశారు. ఉప్లూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు రవిగౌడ్ తల్లి కాలు ఫ్యాక్చర్ కావడంతో ఆమెను పరామర్శించి, కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనవెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్, రాష్ట్ర నాయకుడు చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డం స్వామి, హరీశ్, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

ఏర్గట్ల మండలంలోని తాళ్ల రాంపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు అశోక్ యాదవ్ తల్లి భూమవ్వ ఇటీవల మృతి చెందగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు ఎనుగందుల రాజాపూర్ణానందం, మాజీ ఎంపీపీ కొలిప్యాక ఉపేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ భీమనాతి భానుప్రసాద్, మాజీ ఎంపీటీసీ జక్కని మధుసూదన్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరి రక్షించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎర్రపల్లి ఫాంహౌస్‌లో గురువారం మాజీ ఎంపీ సంతోష్‌కుమార్‌కు జీవన్‌రెడ్డి విత్తన గణపతిని అందజేశారు. – ఆర్మూర్‌టౌన్, సెప్టెంబర్5

బాధిత కుటుంబాలకు చేయూత

బియ్యం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రుద్రూర్, సెప్టెంబర్5: వర్ని మండలం శంకోరా గ్రామంలో కురుస్తున్న వర్షాలకు కొన్ని ఇండ్లు కూలిపోయాయి. నిరాశ్రయులుగా మారిన కుటుంబాలకు బీఆర్ఎస్ నాయకుడు అండగా నిలిచారు. పార్టీ తరుపున బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్‌స్థానిక నాయకులతో కలిసి బియ్యం, కిరాణ సామగ్రిని గువారం అందజేశారు. చాకలి సాయిలు, మోచి గణేశ్, నస్రుల్లాబాద్ సాయి, శంకోర రాము, శివ సూరి, రమేశ్‌యాదవ్, శంకోరా పాల్గొన్నారు.

వర్షాలకు కూలిన ఇండ్ల పరిశీలన

చందూర్/సారంగాపూర్,సెప్టెంబర్5: కొన్నిరోజులుగా కురుస్తున్న వర్షాలకు చందూర్ మండల కేంద్రంలో భూమేశ్‌కు చెందిన ఇల్లు కూలిపోయింది. గురువారం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ కూలిపోయిన ఇంటిని పరిశీలించారు. శిథిలావస్థలకు చేరిన ఇండ్లల్లో ఎవరూ ఉండవద్దని, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిజామాబాద్ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో వర్షాలకు కూలిన ఇండ్లను బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ పటేల్ కులాచారి పరిశీలించారు. ఖానాపూర్, భాగ్యనగర్, విఠలేశ్వర్‌నగర్‌లో దెబ్బతిన్న రోడ్ల తోపాటు కాలూర్, ఖానాపూర్ వంతెనను పరిశీలించి, కలెక్టర్, కమిషనర్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

సుభాష్‌నగర్, సెప్టెంబర్ 5: జిల్లా కేంద్రంలోని తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘ కార్యాలయంలో 150 మట్టి గణపతుల ప్రతిమలను పంపిణీ చేసినట్లు ఇందూరు అధ్యక్షుడు కిరణ్ దేశ్‌ముఖ్ తెలిపారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి సురేశ్‌శర్మ, కోశాధికారి రమేశ్ కులకర్ణి, పుల్కల్, వైరాగ్‌కర్ లక్ష్మణ్, రామ్మోహన్‌రావు, చంద్రశేఖర్ శర్మ, మేడిచర్ల శ్రీనాథ్, లక్ష్మీనారాయణ భరద్వాజ్ పాల్గొన్నారు.

శాంతించిన వరుణుడు

శక్కర్‌నగర్, సెప్టెంబర్05 : బోధదన్ డివిజన్‌లో వర్షాలు తగ్గుముఖం పట్టాయి. మండలాల వారీగా గురువారం ఉదయం వరకు నమోదైన వర్షపాతం వివరాలను గణాంక అధికారి లక్ష్మారెడ్డి వెల్లడించారు. రెంజల్ మండలంలో 8.4 మిల్లీమీటర్లు, బోధన్ మండలంలో 28.2, వర్ని మండలంలో 3.2, మోస్రా మండలంలో 18.2, ఎడపల్లి మండలంలో 10, రుద్రూర్ మండలంలో 9.6, చందూర్ మండలంలో 7.8, కోటగిరి మండలంలో 1మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వెల్లడించారు.

PUBLIC NOTICE

This is to inform the General Public, Banks and Financial Institutions that Sri.C.S. Rakesh Kumar S/o. Prasad R/o. Chandrashekar Colony, Nizamabad has approached manager of Telangana Grameena Bank, Branch at Nizamabad for sanction of Housing loan and offered Residential house in Plot No.82, Lies in Sy. No. 239 of Kanteshwar Shivar, Nizamadad below mentioned schedule property as collateral security which was acquired through Regd. Sale Deed No.4530/2022 Dated: 29-04-2022 from the owner Sri. Amand Pradeep alias Amand Pradeep Kumar S/o. Kistaiah @ Chinna Kishtaiah R/o. Nizamabad who has purchased the same vide Regd. Sale Deed No. 8834/ 2012 dated. 27-07-2012 from the previous owner and vendor Smt. Maddula Radha S/o. Gangaram R/o. Balkonda (V) The said vendor has purchased the said plot from Sri. N.Kiran Reddy S/o. Ganga reddy R/o. Nagapoor by virtue of Regd. Sale Deed No. 2160/2005 dated. 25-02-2005 and said vendor Sri.N.Kiran Reddy has purchased from Sri.Jaidi Jagannath S/o. Siddanna vide Regd. Sale deed No.932/2004 dtd. 03-02-2004 who has purchased the said plot No.82 from owner/vendor Smt. Maisala Vijaya Laxmi W/o. Janardhan R/o. Jakranpally through original regd. sale deed No. 3901/1998 dated.17-08-1998 (link document). Further represented that he had lost the original link documents no.**3901/1998** dated. 17-08-1998 while he was travelling from Subash nagar to Kanteshwar at Nizamabad Town and the same was complained before Sub-Inspector of Police P.S. Town-III at Nizamabad.

Hence if any person, banks or financial institutions having any objections for mortgaging property or having any charge, right, claim or interest in this regard may put forth any such claim or objections before me with supported documents within ten days of this publication of notice, failing which no claim or objection will be entertained thereafter, My client will proceed with the proposed housing loan by mortgaging the below said property.

SCHEDULE OF PROPERTY

Existing Residential house with ope place. Constructed in Plot No.82, as per L.P.No.291/1985, Lies in Sy.No.239 of Kanteshwar shivar, admea suring 240-00 Sq.Yds or 200.60 Sq.Mtrs Situated at Kanteshwar, Near C.S.I Colony, Nizamabad within the Municipal Corporation Limits of Nizamabad. **Within one Boundary as under: North:** Plot No.84, **South:** 33'-0" wide Road, **East:** Plot No.81, **West:** Plots No.83

Sd/- B.CHINNA REDDY, Advocate
Flat No.204, B-Block, Prashanthi Homes,
Srinagar Colony, Nizamabad, Mobile: 98483 36334

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

జిల్లాలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను గ్రామాభివృద్ధి కమిటీలు, వివిధ స్వచ్ఛంద సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పలు పాఠశాలల్లో విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు.

-నమస్తే తెలంగాణ యంత్రాంగం, సెప్టెంబర్ 5

స్నేహ సొసైటీలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి

మోర్తాడ్ డిగ్రీకళాశాలలో..

నందిపేట్‌లో ఉపాధ్యాయులకు సన్మానం..

ఏర్గట్లలో జడ్పీ ఉన్నత పాఠశాలలో..

మాణిక్‌బండార్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవంలో పాల్గొన్న డీఈవో దుర్గాప్రసాద్

నగరంలో రోటరీ క్లబ్ జెమ్స్ ఆధ్వర్యంలో..

కందకుర్తిలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న యువకులు

నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు

కోటగిరిలో ఉపాధ్యాయులకు సన్మానం..

బోధన్‌లోని శ్రీ విజయసాయి హైస్కూల్‌లో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం

జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో..

నగరంలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ

పొతంగల్‌లో..

ధర్పల్లిలో ..

రాయకూర్ ప్రభుత్వ పాఠశాలలో ..

మేడ్‌పల్లి తండాలో వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

జిల్లా కేంద్రంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో..

డిచ్‌పల్లిలో..

కరపత్రాల ఆవిష్కరణ

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్, సెప్టెంబర్ 5 : నగరంలోని ఠాణాగల్లీలో ఉన్న నగరేశ్వర ఆలయ ప్రాంగణంలో శ్రీ వైశ్యరత్న ఆధ్వర్యంలో 101 వినాయక ఉత్సవాలను నిర్వహించనున్నట్లు నిర్వాకులు తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గురువారం ఆవిష్కరించారు. బాలగంగాధర్ తిలక్ పిలుపు మేరకు వందేండ్ల క్రితం నగరేశ్వరాలయ ప్రాంగణంలో మొదటిసారి వినాయక నవరాత్రులు నిర్వహించారని తెలిపారు. 1923లో చిన్నగదిలో ఆరంభమైన వినాయక ఉత్సవాలు.. ప్రస్తుతం వైభవంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈనెల 7 నుంచి 17వ తేదీ వరకు నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు మండలి అధ్యక్షుడు వీరమల్లి రమేశ్‌గుప్తా, కార్యదర్శి చెన్న గంగాప్రసాద్, కోశాధికారి మురికి రాజేందర్‌గుప్తా తదితరులు తెలిపారు.

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

ఆర్మూర్‌టౌన్/బోధన్ రూరల్, సెప్టెంబర్5: పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని అడిషనల్ డీసీపీ బస్వారెడ్డి అన్నారు. పట్టణంలోని ఎస్ఎస్‌కే కళ్యాణ మండపంలో వినాయక మండపాల నిర్వాహకులతో గురువారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆర్డీవో రాజాగౌడ్, మున్సిపల్ కమిషనర్ రాజు, అధికారులు పాల్గొన్నారు. బోధన్ పట్టణంలోని రూరల్, టౌన్ పోలీస్ స్టేషన్ల ఆవరణలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. బోధన్ రూరల్ సీఐ నరేశ్ మాట్లాడుతూ వినాయక, మిలాద్ ఉన్ నబి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. బోధన్ రూరల్ ఎస్సై మశ్చేందర్‌రెడ్డి, ఏఎస్సై రవీందర్, టౌన్ సీఐ, ఎస్సైలు పాల్గొన్నారు.

భీమ్‌గల్ పట్టణంలో గురువారం తీజ్ పండుతను బంజారాలు ఘనంగా నిర్వహించారు. యువతులు గోధుమ బుట్టలను ఎత్తుకొన్ని ఊరేగింపు నిర్వహించారు. అనంతరం వాటిని నిమజ్జనం చేశారు. బంజరాసేవా సంఘ్ మండల అధ్యక్షుడు బాదావత్ శర్మనాయక్, జిల్లా బంజారా సేవా సంఘ్ కార్యనిర్వాహక అధ్యక్షుడు బాదావత్ గోపాల్‌నాయక్, జిల్లా బంజారా సేవా సంఘ్ అధ్యక్షుడు భూక్య చంద్రునాయక్, మాజీ ఎంపీపీ తక్కాజీనాయక్, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు బాదావత్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. – భీమ్‌గల్, సెప్టెంబర్ 5

సీజనల్ వ్యాధుల నిర్మూళనకు కృషి చేయాలి

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో

నందిపేట్, సెప్టెంబర్ 5: సీజనల్ వ్యాధుల నిర్మూళనకు కృషి చేయాలని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారిణి రాజశ్రీ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆమె తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్లతో సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధుల నిర్మూళనకు కృషి చేయాలని చెప్పారు. ప్రజలు నివాస పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్, మండల కేంద్ర మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్, శ్రావణి, సీహెచ్‌వో దేవన్న, పద్మావతి, హెల్త్ సూపర్‌వైజర్లు సురేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ డిపో మేనేజర్‌కు సన్మానం

డిపోమేనేజర్ సాయన్నను సన్మానిస్తున్న నాయకులు

మోర్తాడ్, సెప్టెంబర్5: నిజామాబాద్ డిపో-2ను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపి రాష్ట్రస్థాయిలో ఉత్తమ డిపో మేనేజర్ అవార్డును అందుకున్న సాయన్నను గురువారం కమ్మర్‌పల్లి రైతువేదికలో మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. వక్తలు మాట్లాడుతూ...కమ్మర్‌పల్లి మండలం నాగాపూర్‌లో పేద కుటుంబంలో జన్మించి ఉన్నత స్థాయికి ఎదిగి ఉత్తమ అవార్డును అందుకోవడం గర్వకారణమని అన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు విజయ్, నాయకులు సుధాకర్, నర్సయ్య, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

- **వివాదాస్పద స్థల పరిశీలన:** కోటగిరి, సెప్టెంబర్ 5: మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఓ వివాదాస్పదస్థలాన్ని మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శి గురువారం పరిశీలించారు. బీసీ కాలనీలో రోడ్డు పక్కనే ఒకరు షెడ్డు వేశారని, ఆ స్థలంవక్ఫ్‌బోర్డుదని స్థానికుడొకరు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఇన్‌చార్జి ఎంపీడీవో చందర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి ముజాఫర్ బేగ్ పరిశీలించారు. నివేదికను అధికారులకు అందజేస్తామని తెలిపారు.
- **ప్రముఖులకు సన్మానం:** కోటగిరి, సెప్టెంబర్ 5: మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ , ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్‌ను డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి హైదరాబాద్‌లో గువారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి సన్మానించారు.
- **బ్యూటీ పార్లర్ కోర్సులో శిక్షణ:** కోటగిరి, సెప్టెంబర్ 5: గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డిచ్‌పల్లి ఎస్‌బీఐ ఆధ్వర్యంలో బ్యూటీ పార్లర్ శిక్షణ కోటగిరిలో ఏర్పాటు చేశామని, నిరుద్యోగ యువతులు సద్వినియోగం చేసుకోవాలని ఫ్యాకల్టీ రామకృష్ణ సూచించారు. గురువారం కోటగిరి సహకార సంఘం భవనంలో మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. 30 రోజులపాటు బ్యూటీ పార్లర్‌పై ఉచితంగా శిక్షణ ఇస్తామన్నారు. 19 నుంచి 45 ఏండ్ల వయస్సు వారు అర్హులని తెలిపారు.
- **'తహసీల్'ను సందర్శించిన సబ్ కలెక్టర్:** రుద్రూర్, సెప్టెంబర్5: మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయాన్ని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి గురువారం సందర్శించారు. మండలంలో ఓటరు జాబితాలో మార్పులు చేర్పులపై సంబంధిత అదికారులను అడిగి తెలుసుకున్నారు. బీఎల్వోలు ఇంటింటికీ తిరిగి వివరాలు సేకరించాలని సూచించారు.
- **నేడు స్పాట్ అడ్మిషన్లకు కౌన్సెలింగ్:** డిచ్‌పల్లి/ఆర్మూర్‌టౌన్, సెప్టెంబర్ 5: మండలంలోని సుద్దపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (2024-25) లో ఖాళీ సీట్ల భర్తీకి స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ నళిని ఒక గురువారం ప్రకటనలో తెలిపారు. ఎంపీసీలో ఎస్సీ-1, బైపీసీలో ఎస్సీ-1 ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు కౌన్సెలింగ్‌కు నిర్వహిస్తామని, విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9704550266 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.ఆర్మూర్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ, బైపీసీ ఖాళీ సీట్లను భర్తీ చేసేందుకు శుక్రవారం స్పాట్ అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు ప్రిన్సిపల్ పూర్ణచంద్ర రావు తెలిపారు.
- **గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు:** జక్రాన్‌పల్లి , సెప్టెంబర్ 5 : మండలంలోని కొలిప్యాక్‌లో గ్రామకమిటీ ఆధ్వర్యంలో గురువారం గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఢీకొండ హరిత, శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గంగుబాలయ్య, అజయ్, గ్రామకమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.
- **విద్యార్థులకు కంటి పరీక్షలు :** జక్రాన్‌పల్లి, సెప్టెంబర్ 5 : మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఆర్‌బీఎస్‌కే (రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం) ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ రుబినా, ఫార్మాసిస్ట్ రజిని, ఏఎన్ఎం జ్యోతి, ప్రిన్సిపాల్ రాజేశ్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- **రైతులకు కొత్త రుణాల పంపిణీ :** సారంగాపూర్, సెప్టెంబర్ 5 : మండలంలోని గుండారం సొసైటీలో ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ పొందిన రైతులకు గురువారం కొత్తగా పంట రుణాలను పంపిణీ చేశారు. సొసైటీ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 42 మంది రైతులకు 22 లక్షల 38 వేల 600 రూపాయల చెక్కులను చైర్మన్ దాసరి శ్రీధర్, సీఈవో అనంతలక్ష్మి, బ్యాంకు మేనేజర్లు అందజేశారు.
- **చౌకబారు ప్రకటనలు చేయడం హాస్యాస్పదం:** ఖిలీల్‌వాడి, సెప్టెంబర్ 5 : అకాల వర్షాల కారణంగా నిరాశ్రయులైన వారికి ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు ఒకరోజు మూలవేతనం విరాళం ఇస్తే కొందరు చౌకబారు ప్రకటనలు చేయడం హాస్యాస్పదంగా ఉందని ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల ఐకాస రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, జేఏసీ చైర్మన్ అలుక కిషన్ అన్నారు. గురువారం నగరంలో టీఎన్జీవోస్ భవనంలో వారు మాట్లాడారు. బోగస్ జేఏసీ నేతగా, బాధ్యుడిగా తాను ఇప్పించినట్లు ప్రకటన చేయడం సత్యదూరమని పేర్కొన్నారు.
- **బాధ్యతలు స్వీకరించిన ట్రాఫిక్ సీఐ:** వినాయక్‌నగర్,సెప్టెంబర్ 5: నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్ బుధవారం ఇద్దరు సీఐలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో నిజామాబాద్ ట్రాఫిక్ సీఐగా బోధన్ నుంచి బదిలీ పై వచ్చి వీరయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.
- **టీయూలో కొవ్వొత్తులతో నిరసన -** డిచ్‌పల్లి, సెప్టెంబర్ 5 : కోల్‌కొత్త ఘటనపై టీయూలోని బాలికల వసతి గృహంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. నిందితులకు కఠిన శిక్షించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో కవిత, సౌమ్య, భావని, నవ్య, వనిత పాల్గొన్నారు.
- **దరఖాస్తుల ఆహ్వానం-** శక్కర్‌నగర్, సెప్టెంబర్ 5: బోధన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ సబ్జెక్టుల్లో గెస్ట్ లెక్చరర్లుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సురేశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్, బోటని, కంప్యూటర్ సైన్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఈనెల 9లోగా కళాశాలలో గణిత అధ్యాపకుడు ప్రసాద్‌కు ధృవపత్రాలను అందించాలన్నారు. వివరాల కోసం 98661 51518కు సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు.
- **బాధితుడికి పోన్ అప్పగింత-** నవీపేట, సెప్టెంబర్ 5: జూలైలో చోరీకి గురైన ఫోన్‌ను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వెతికి బాధితుడు సాయికుమార్‌కు గురువారం ఎస్సై వినయ్ అందజేశారు.
- **వర్షానికి దెబ్బతిన్న పంటల పరిశీలన -** రెంజల్, సెప్టెంబర్ 5: మండలంలోని కందకుర్తి, నీలా, బోర్గాం తదితర గ్రామాల్లో వర్షానికి దెబ్బతిన్న పంటలను గురువారం మండల నాయకులు, అధికారులు పరిశీలించారు. ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సూచన మేరకు మండల వ్యవసాయశాఖ అధికారి లక్ష్మీకాంత్‌రెడ్డితో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించామని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మోబిన్‌ఖాన్ తెలిపారు.
- **కార్యవర్గం ఎన్నిక-** భీమ్‌గల్, సెప్టెంబర్ 5: పీఆర్‌టీయూ మండల కమిటీని గురువారం ఆసంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎడ్ల శేఖర్, ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర దయాకర్, అసోసియేట్ అభ్యర్థిగా రవీందర్, కార్యదర్శిగా శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షులుగా సుమలత, మహిళా కార్యదర్శిగా రాధికను ఎన్నుకున్నారు.

నగరంలో షబ్బీర్ అలీ పర్యటన

కంఠేశ్వర్, సెప్టెంబర్ 4: నగరంలో ప్రభుత్వ సలహాదారుడు మహ్మద్ షబ్బీర్‌అలీ గురువారం పర్యటించారు. అరుంధతీనగర్‌లో ని పలు కమ్యూనిటీ హాళ్లను సందర్శించి, మౌలిక సదుపాయాల కోసం నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మైనార్టీ కమ్యూనిటీ హాల్‌కూ రూ.5 లక్షలు మంజూరుచేశారు.అనంతరం జిల్లా ఒలింపిక్ సంఘం ఆధ్వర్యంలో డీఎస్ఏ గ్రౌండ్‌లో నిర్వహించిన సమావేశంలో పాల్గొని, అధికారులతో కలిసి గ్రౌండ్‌ను పరిశీలించారు. నగరం నడిబొడ్డున త్వరలోనే ముఖ్యమంత్రి చేతులమీదుగా 8 ట్రాక్‌లతో కూడిన స్టేడియం, ఇండోర్ స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

'ఇంజినీరింగ్ కాలేజీగా అప్‌గ్రేడ్ చేయాలి'

ఖిలీల్‌వాడి, సెప్టెంబర్ 5 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజినీరింగ్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీకి గురువారం వినతిపత్రం అందించినట్లు ప్రధాన కార్యదర్శి కర్క గణేశ్ తెలిపారు. కచ్చితంగా ఇంజినీరింగ్ కళాశాలగా తీర్చిదిద్దుతారని షబ్బీర్ అలీ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయులు నాగేశ్, సలీం, నసీర్, సృజన్, నితిన్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం..

ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

వేల్పూర్/మాక్లూర్, సెప్టెంబర్ 5: చేయూత ఫౌండేషన్ వేల్పూర్ ఆధ్వర్యంలో వేల్పూర్ గ్రామానికి చెందిన ఎరుకల ఎల్లయ్యకు ఫౌండేషన్ ద్వారా రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. బాధితుడు కొన్నేండ్ల కిత్రం గల్ఫ్‌లో గాయపడ్డాడు. వైద్య ఖర్చుల కోసం సాయం అందించారు. కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, ఉపాధ్యక్షుడు మల్లికార్జున్, సభ్యులు పాల్గొన్నారు. మాక్లూర్ మండల కేంద్రానికి చెందిన శ్రీకాంత్‌చారి ఈనెల 4న రోడ్డు ప్రమాదంలో